


**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములోని
రెండవ సలహాదారులు

# మనకు ప్రవక్తలు ఎందుకు అవసరము?

పరలోకపు తండ్రి ఆయన బిడ్డలను ప్రేమిస్తున్నారు కనుక, నిర్దేశము మరియు నడిపింపు లేకుండ ఈ మర్త్యజీవితముగుండా నడుచుటకు ఆయన బిడ్డలను వారిని విడిచిపెట్టలేదు. మన పరలోక తండ్రి యొక్క బోధనలు సామాన్యమైనవి కావు, ఊహించదగినవికావు, నడుచుచున్న మిల్లులో పేపరు తీసుకొని దానిని ఒక స్థానిక పుస్తకపు దుకాణం దగ్గర పెట్టునది కాదు. అవి తన బిడ్డలను ప్రేమిస్తున్న సర్వశక్తిమంతుడు, సమస్తము ఎరిగిన సిలెస్టియల్ ప్రాణి యొక్క జ్ఞానము. ఈ జీవితము యొక్కయు మరియు రాబోయే లోకము యొక్క సంతోషమునకు మూలము—యుగముల రహస్యము ఆయన వాక్యములలో చుట్టుకొనబడియున్నవి.

ఆయన సేవకులైన ప్రవక్తల ద్వారా భూమి మీదనున్న ఆయన బిడ్డలకు పరలోక తండ్రి ఆయన జ్ఞానమును బయల్పరచును (ఆమోసు 3:7 చూడుము). ఆదాము యొక్క దినములనుండి, ఇతరులకు ఆయన చిత్తమును మరియు సలహాను బయల్పరచుటతో అధికారమివ్వబడి నియమించబడిన దైవవాక్యముల ద్వారా దేవుడు తన బిడ్డలతో మాట్లాడిరి. ప్రవక్తలు ప్రేరేపించబడిన బోధకులు మరియు వారు ఎప్పుడూ యేసు క్రీస్తు యొక్క ప్రత్యేకమైన సాక్షులు (సి మరియు ని 107:23 చూడుము). ప్రవక్తలు వారి కాలము యొక్క జనులతో మాత్రమే మాట్లాడరు, కానీ వారు అన్ని కాలముల జనులతో కూడా మాట్లాడతారు. ఆయన బిడ్డలకు దేవుని చిత్తము యొక్క నిబంధనగా వారి స్వరములు యుగయుగముల గుండా ప్రతిధ్వనించును.

గడిచిన కాలముల నుండి ఈ దినము ప్రత్యేకమైనది కాదు. గడిచిన కాలములలో కంటె ఈ దినము యొక్క జనులను దేవుడు తక్కువుగా ఏమీ ప్రేమించుటలేదు. యేసు క్రీస్తు యొక్క సంఘము పునఃస్థాపన యొక్క మహిమగల సందేశములలో ఒకటి, దేవుడు తన బిడ్డలతో మాట్లాడుట కొనసాగిస్తున్నారు! ఆయన పరలోకములో దాగియుండలేదు కానీ ప్రాచీన కాలములో చేసిన విధముగా ఈ రోజు కూడా ఆయన మాట్లాడుచున్నారు.

ప్రభువు తన ప్రవక్తలకు బయల్పరచిన దానిలో అధికము వ్యక్తులుగా మరియు సమాజములుగా మన కొరకైన విచారమును ఆపుటకు ఉద్దేశించబడింది. దేవుడు మాట్లాడినప్పుడు, ఆయన బిడ్డలకు బోధించుటకు, ప్రేరేపించుటకు, శుద్ధి చేయుటకు హెచ్చరించుటకు ఆయన చేయును. వ్యక్తులు మరియు సమాజములు పరలోకపు తండ్రి యొక్క సూచనలను నిర్లక్ష్యం చేయునచో, వారు బాధ, వేధన, కష్టముల వలన కలుగు అపాయముతో చేస్తారు.

దేవుడు ఆయన బిడ్డలందరిని ప్రేమించును. అందువలననే ఆయన ప్రవక్తలు ద్వారా ఆయన మనలను ఎంతగానో ప్రాధేయపడుచున్నారు. మన ప్రియమైన వారి కొరకు మేలైనది మనము కోరినట్లుగా, మనకు మేలైన దానిని పరలోకపు తండ్రి కోరును. అందువలననే ఆయన

సూచనలు చాలా ముఖ్యమైనవి మరియు కొన్నిసార్లు ఎంతో అగత్యముగా ఉంటాయి. అందుకే ఆయన మనలను ఈ రోజు విడువలేదు కానీ ఆయన చిత్తమును ప్రవక్తల ద్వారా మనకు యింకనూ ప్రకటించుచున్నారు. మన అదృష్టము మరియు మన ప్రపంచము యొక్క అదృష్టము ఆయన బిడ్డలకు దేవుడు బయల్పరచిన వాక్యమును వినుట మరియు లక్ష్యపెట్టుటపై ఆధారపడును.

దేవుడు మానవజాతికి ఇచ్చిన అమూల్యమైన సూచనలు బైబిలులో, మోర్మన్ యొక్క గ్రంథములో, సిద్ధాంతము మరియు నిబంధనలలో, మరియు గొప్ప విలువగల ముత్యములో కనుగొనబడును. అదనముగా, దేవుడు మనతో ఆయన సేవకుల ద్వారా మాట్లాడును, రాబోవు సర్వసభ్య సమావేశములో ఆయన మరలా మాట్లాడును.

"ఈ రోజు దేవుడు మనతో మాట్లాడుట సాధ్యమేనా?" — ఎవరైతే అందరూ ఈ సంగతి జరుగుతుందా అని ఆశ్చర్యపడు వారందరికి — "రండి మరియు చూడండి" (యోహాను 1:46) అని నా పూర్ణ హృదయముతో నేను మిమ్ములను ఆహ్వానిస్తున్నాను. లేఖనములలో ఉన్నట్టుగా దేవుని యొక్క వాక్యమును చదవండి. ఆయన కడవరి-దిన ప్రవక్తల ద్వారా ఇవ్వబడిన దేవుని స్వరమును వినుటకు ఇష్టమైన చెవితో సర్వసభ్య సమావేశమును వినుము. రండి, వినండి, మరియు మీ హృదయముతో చూడండి! "మీ యదార్ధమైన హృదయముతో, నిజమైన ఉద్దేశ్యముతో, క్రీస్తునందు విశ్వాసము కలిగి అడిగిన యెడల, దాని యొక్క సత్యమును (దేవుడు) పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా మీకు తెలియజేయును" (మొరోనై 10:4). ఆ శక్తి చే మరియు ఆ శక్తి ద్వారా, యేసు క్రీస్తు జీవించియున్నారు మరియు జీవించియున్న ప్రవక్త ద్వారా అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ తో కూడా ఆయన సంఘమును నడిపించుచున్నారని నాకు తెలుసు.

సహోదర మరియు సహోదరిలారా, ఈరోజు దేవుడు మనతో మాట్లాడుచున్నారు. మరియు ఆయన బిడ్డలందరూ ఆయన స్వరమును విని మరియు లక్ష్యపెట్టవలెనని ఆయన కోరుచున్నారు. మనము అలాగు చేసినప్పుడు, ఈ జీవితములోను మరియు రాబోవు ప్రపంచముల గుండా, దేవుడు మనలను దీవించును మరియు గొప్పగా ఆదరించును.

## యువత

# జీవించుచున్న ప్రవక్త చే నడిపించబడుట

**క్రిస్టి రిపా చేత**

నేను16 సంవత్సరములు వయస్సులో ఉన్నప్పుడు, మొదటి సారిగా నాకు సర్వసభ్య సమావేశమునకు హాజరయ్యే అవకాశము కలిగింది. నా కుటుంబము పశ్చిమ లో ఓరెగన్, అమెరికాలో నివసిస్తున్నారు, మరియు సమావేశమును హాజరగుటకు మరియు నా అన్నయ్యను మిషనరీ శిక్షణా కేంద్రము వద్ద వదిలి వెళ్ళుటకు మేము యూటాకి ప్రయాణించాము.

పరిశుద్ధాత్మ చే బోధించబడాలనే కోరికతో నేను సమావేశమునకు వెళ్ళాను. ఫలితంగా, ఆత్మ నుండి నేను ఒక ప్రత్యక్షతను పొందాను, బహుశా నన్ను నేను సిద్ధపరుచుకొనకుండా ఉండిన యెడల నేను దానిని పొందలేకపోతిని.

ఆ సమావేశములలో ఒకదానిలో, ప్రతి ఒక్కరు నిలబడి, "Guide Us, O Thou Great Jehovah" సమావేశపు పాట పాడారు. మేము పాడుచున్నప్పుడు, సమావేశ కేంద్రము చుట్టూ చూడవలెనని ఒక స్పష్టమైన అనుభవం కలిగినది. నేను చూసాను, మరియు దేవుని స్తుతించుటలో మా స్వరములను మేము పైకెత్తినప్పుడు, అక్కడ వేల జనుల ఏకమైన శక్తి చేత నేను విస్మయము చెందాను.

అప్పుడు నాకు ఒక అనుభవము కలిగింది అక్కడ నేను జీవ వృక్షము యొక్క దర్శనమును చూచిన నీఫై వలె భావించాను, ఏలయనగా "చూడుము" (1 నీఫై 11–14 చూడుము) అని ఆత్మ నాతో చెప్పింది. నేను అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ వైపు చూసాను మరియు మనము జీవించుచున్న ప్రవక్త చేత నడిపించబడుచున్నాము కనుక ఉన్న సంఘము యొక్క ఐక్యతను నేను భావించాను. పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యము ద్వారా, మన దినమునకు అధ్యక్షులు మాన్‌సన్ ఒక నిజమైన ప్రవక్తయని నాకు తెలుసు, మరియు యేసు క్రీస్తు ఆయన ద్వారా ఈ సంఘమును నడిపించుచున్నారని నాకు తెలుసు.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, March 2012.* Telugu. 10363 421

దర్శించి బోధించు సందేశము, మార్చి 2012

# నా రాజ్యములోని కుమార్తెలు

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించే సహోదరీలతో తగినవిధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరిచేందుకు మరియు మీ స్వంత జీవితంలో ఉపశమన సమాజాన్ని ఒక క్రియాశీలక భాగంగా చేయడానికి మీకు సహాయపడేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

మనము పరలోకమందున్న తండ్రి యొక్క కుమార్తెలము. ఆయన మనల్ని ఎరుగును, మనలను ప్రేమించుచున్నారు, మరియు మన కొరకు ఒక ప్రణాళిక కలిగియున్నారు. చెడు పై మంచిని ఎన్నుకొనుటను నేర్చుకొనుటకు భూమిమీదకు వచ్చుటను ఆ ప్రణాళిక కలిగియున్నది. దేవుని ఆజ్ఞలు పాటించుటకు మనము ఎన్నుకొన్నప్పుడు, మనము ఆయనను ఘనపరుచుచున్నాము మరియు దేవుని యొక్క కుమార్తెలుగా మన గుర్తింపును అంగీకరిస్తున్నాము. ఈ దైవిక పిత్రార్జితమును మనము గుర్తించుకొనులాగున ఉపశమన సమాజము మనకు సహాయము చేయును.

ఉపశమన సమాజము మరియు దాని చరిత్ర మనలను బలపరుచును మరియు సహాయము చేయును. జూలీ బి. బెక్, ఉపశమన సమాజపు ప్రధాన అధ్యక్షురాలు, చెప్పారు: "దేవుని యొక్క కుమార్తెలుగా, మీరు శాశ్వతమైన పదవుల కొరకు సిద్ధపడుచున్నారు, మీలో ప్రతీ ఒక్కరికి ఒక స్త్రీ గుర్తింపు, స్వభావము, మరియు బాధ్యత ఉన్నాయి. కుటుంబములు, సమాజములు, ఈ సంఘము, మరియు ప్రశస్తమైన రక్షణ ప్రణాళిక యొక్క విజయము మీ విశ్వాసము పై ఆధారపడి ఉన్నది. . . ఆయన ప్రజలు ఎదుగుటలో సహాయపడుటకు మరియు దేవాలయపు దీవెనల కొరకు వారిని సిద్ధపరచుటకు (మన పరలోకపు తండ్రి) ఉపశమన సమాజమును ఉద్దేశించిరి. ఆయన కుమార్తెలు ఆయన పనితో కలయుటకు మరియు ఆయన రాజ్యమును నిర్మించుటలో మరియు సీయోను గృహములను బలపరచుటకు (ఉపశమన సమాజమును) వారి సహాయపు జాబితాలో చేర్చుకొనుటకు ఆయన ఏర్పాటు చేసెను."[1]

ఆయన రాజ్యమును నిర్మించుటలో సహాయపడుటకు మన పరలోకమందున్న తండ్రి మనకు ఒక ప్రత్యేకమైన పని ఇచ్చారు. ఈ ప్రత్యేకమైన పనిని పూర్తి చేయుటకు ఆయన మనకు అవసరమగు ఆత్మీయ బహుమతులతో దీవించెను. ఉపశమన సమాజము ద్వారా, కుటుంబములను బలపరుచుటకు, అవసరములలో ఉన్నవారికి సహాయపడుటకు, మరియు యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా ఏలాగు జీవించవలెనో నేర్చుకొనుటకు మన వరములను ఉపయోగించుటకు మనము అవకాశములను కలిగియున్నాము.

శిష్యరికము గురించి అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్, ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు, చెప్పిరి: "శిష్యరికము యొక్క మార్గములో సహనముతో నడుచుట ద్వారా, మన విశ్వాసపు కొలతను మనకై మనము మరియు మన కన్నా దేవుని యొక్క చిత్తమును మనము అంగీకరించుటకు మన ఇష్టమును రుజువు చేస్తాము."[2]

మనము దేవుని యొక్క కుమార్తెలము మరియు ఆయన శిష్యులుగా జీవించుటకు ప్రయత్నము చేయుదుమని మనము గుర్తించుకొందాము. మనము ఈ విధముగా చేసినట్లైతే, మనము ఈ భూమి మీద దేవుని రాజ్యము నిర్మించుటకు సహాయపడతాము మరియు ఆయన సమక్షములో తిరిగి వెళ్ళుటకు యోగ్యతగలవారమౌతాము.

### *మన చరిత్ర నుండి*

ఏప్రిల్ 28, 1842, న ఉపశమన సమాజములో ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ సహోదరీలతో ఇలా చెప్పిరి: "ఇప్పుడు మీరు ఒక పరిస్థితిలో ఉంచబడియున్నారు దానిలో మీరు దేవుడు మీలో నాటిన ఆ సానుభూతుల ప్రకారమున పని చేయవచ్చును. . . మీ విశేషావకాశములకు మీరు జీవించినట్లయితే, మీతో కలిసి ఉండుట కొరకు దేవదూతలు మిమ్మును నిరోధించవు."[3]

ఇతరులకు సేవ చేయుటకు మరియు విశ్వాసమందు వృద్ధిచెందుటకు వ్యక్తులకు సహాయము చేయుటకు ఉపశమన సమాజము యొక్క శక్తిని గుర్తిస్తూ, జినా డి. హెచ్. యంగ్, ఉపశమన సమాజపు మూడవ ప్రధాన అధ్యక్షురాలు, 1893 లో సహోదరీలకు ఇలా వాగ్దానమిచ్చారు, "మీరు మీ హృదయపు లోతులలో త్రవ్విన యెడల, మీరు ప్రభువు ఆత్మ యొక్క సహాయముతో, గొప్ప విలువగల ముత్యము, ఈ పనిని గూర్చి సాక్ష్యమును కనుగొంటారు."[4]

### వివరణలు

1. జూలీ బి. బెక్, "'నా రాజ్యములోని కుమార్తెలు': ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము," లియహోనా, నవంబరు. 2010, 112, 114.
2. డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్, "శిష్యుని యొక్క మార్గము," లియహోనా, మే 2009, 76.
3. జోసఫ్ స్మిత్, సంఘం యొక్క చరిత్రలో, 4:605.
4. జినా డి. హెచ్. యంగ్, "సత్యము యొక్క నా సాక్ష్యమును నేను ఎలా సంపాదించుకొన్నాను," యువతుల సమాచార పత్రిక, ఏప్రిల్. 1893, 319.

### *లేఖనముల నుండి*

జెకర్య 2:10; సిద్ధాంతము మరియు నిబంధనలు 25:1, 10, 16; 138:38–39, 56; "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" (లియహోనా మరియు ఎన్‌సైన్, నవంబరు. 2010, 129)

## *నేను ఏమి చేయగలను?*

**1.** దేవుని కుమార్తెలుగా వారి సాధ్యతను సమీపించుటకు నా సహోదరీలకు నేను ఎలా సహాయము చేయగలను?

**2.** సిద్ధాంతము మరియు నిబంధనలు 25 లో స్త్రీలకు ఇవ్వబడిన సలహా మరియు హెచ్చరికలను నేను నా జీవితములో ఎలా అన్వయించుకోగలను?

అధిక సమాచారము కొరకు, reliefsociety.lds.org కు వెళ్ళుము.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.
Translation of *Visiting Teaching Message, March 2012*. Telugu. 10363 421